# జీవశాస్త్ర బోధన పద్ధతులు

1. ఎక్కువ జ్ఞానం కలిగిన వ్యక్తి ఆ జ్ఞానాన్ని ఆశించే వ్యక్తులకు సమర్థవంతంగా అందించే అభ్యసన?

జ. బోధన

2. అనుభవం ద్వారా విద్యార్థిలో శాశ్వతమైన ప్రవర్తనా మార్పులను కలిగించే ప్రక్రియ?

జ. అభ్యసన

3. బోధనాభ్యసనాల లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడే సాధనం?

జ. బోధనా పద్ధతి

4. వివిధ వనరుల ద్వారా లభ్యమయ్యే సమాచారాన్ని విద్యార్థికి అందించే విధానం?

జ. బోధనా పద్ధతి

5. అభ్యాసకుడికి అనుకూలంగా అభ్యసన ప్రక్రియలను సులభతరం చేసే విధానం?

జ. బోధనా పద్ధతి

6. పరిపక్వత చెందిన వ్యక్తి అపరిపక్వ వ్యక్తికి అందించే జ్ఞానాన్ని ఏమంటారు?

జ. బోధనా పద్ధతి

7. జీవశాస్త్రంలో వాడుతున్న ఏ ఉపగమాలను గణితశాస్త్ర బోధనా పద్ధతుల్లో ప్రత్యేకమైన బోధనా పద్ధతులుగా వాడుతున్నారు?

జ. ఆగమన, నిగమన ఉపగమాలు

8. ప్రపంచంలో ఉండే బోధనా పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించి తన అభిప్రాయాలను తెలియచేసింది?

జ. లక్ష్మణస్వామి మొదలియార్

9. విద్యార్థులు తరగతిలో చురుగ్గా జ్ఞానాన్ని సంపాదించేట్టు, తన అభిప్రాయాలను నిర్దిష్టంగా ప్రకటించే నేర్పును కలిగించే విధంగా బోధనా పద్ధతులు ఉండాలి అని తెలియచేసిన కమిషన్?

జ. సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్

SAKSHI

10. విద్యార్థులు వర్గాలుగా ఏర్పడి ప్రాజెక్టు పనులు చేయడానికి అవసరమైన అవకాశాలు కలిగించేవిగా బోధనా పద్ధతులు ఉండాలి అని తెలియచేసిన కమిషన్?

జ. సెకండరీ విద్యా కమిషన్

11. తరగతి గదిలో సాధారణంగా ఉపయోగించే బోధనా పద్ధతి?

జ. ఉపన్యాస బోధనా పద్ధతి

12.సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని,శాస్త్రీయ దృక్పథాన్ని వృద్ధి చేయడానికి సహాయపడని పద్ధతి?

జ. ఉపన్యాస బోధనా పద్ధతి

13. ప్రాథమిక దశలో విజ్ఞాన శాస్త్రం, వ్యవసాయం, పరిశ్రమల మధ్య ఉన్న సన్నిహిత సంబంధానికి ప్రాముఖ్యత ఇవ్వాలని పేర్కొన్న కమిషన్?

జ. కొఠారి కమిషన్

14. సెకండరీ దశలో విజ్ఞానశాస్త్ర బోధనలో గృహ సాంకేతికత్వం ఓ అంశంగా ఉండాలని తెలియచేసిన కమిషన్?

జ. కొఠారి కమిషన్

15. ఓ సందర్భంలో వాస్తవమైన విషయం లేదా సూత్రం అదే విధమైన మరో సందర్భాలలో కూడా వాస్తవమవుతుందని తెలిపే పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

16. ఓ తరగతికి చెందిన కొందరు వ్యక్తుల విషయంలో సత్యమైన విషయం తరగతిలోని అందరి వ్యక్తులకు నిజమవుతుందనేది ఏ బోధనా పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

17. నిర్దిష్ట అంశాల నుంచి సాధారణీకరణాలను రూపొందించడాన్ని ఆగమనమని ప్రతిపాదించిన శాస్త్రవేత్త?

జ. ఫౌలర్ (Fowler)

18. ప్రత్యేక సత్యాల నుంచి సాధారణ సత్యాలను రూపొందించడమే ఆగమమని తెలిపిన శాస్త్రవేత్త?

జ. జీవన్ (Jeevan)

19. మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలను రాబట్టే బోధనా పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

20. ఏ బోధనా పద్ధతిలో ప్రత్యేకాంశాల నుంచి సాధారణ విషయాలను తెలుసుకుంటారు?

జ. ఆగమన పద్ధతి

21. ఏ బోధనా పద్ధతిలో నిర్దిష్టమైన ఉదాహరణల నుంచి సామాన్య సూత్రాలను రాబట్టుతారు?

జ. ఆగమన పద్ధతి

22. ఏ బోధనా ఉపగమన పద్ధతి తార్కిక, మనోవిజ్ఞాన పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

23. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మాశ్రయతను పెంపొందించే పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

24. ఏ బోధనా పద్ధతిలో నేర్చుకున్న విషయాలు ఎక్కువ కాలం జ్ఞాపకం ఉంటాయి?

జ. ఆగమన పద్ధతి

25. సూత్రాలను కనుక్కోవడానికి మాత్రమే ఉపయోగపడి, సూత్రాలను అన్వయించడానికి ఉపయోగపడని బోధనా పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

26. నేర్చుకున్న విషయాలు మరచిపోయినా పునఃనిర్మాణానికి అవకాశం ఉండే బోధనా పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

27. ఏ ఉపగమన పద్ధతిలో విద్యార్థి అధిక సంతృప్తి, ఆనందం పొందుతారు?

జ. ఆగమన పద్ధతి

28. సిద్ధాంతీకరించిన సూత్రాలు, సిద్ధాంతాలు, ధర్మాలు, నిర్ణయాలను నూతన లేదా ప్రత్యేకమైన సందర్భాల్లో అన్వయించి వాటి యదార్థతను తెలుసుకొనే పద్ధతి?

జ. నిగమన పద్ధతి

29. సాధారణీకరణాలను కొత్త పరిస్థితులకు అన్వయింపచేసి, నిరూపణ చేయడాన్ని ఏమంటారు?

జ. నిగమన పద్ధతి

30. నిరూపించిన సాధారణ సత్యాల నుంచి ప్రత్యేక నిజాలను గుర్తించే విధానాన్ని ఏమంటారు?

జ. నిగమన పద్ధతి

31. అమూర్త సామాన్యీకరణాల నుంచి మూర్త సత్యాలను గుర్తించే విధానాన్ని ఏమంటారు?

జ. నిగమన పద్ధతి

32. ఏ పద్ధతిలో విద్యార్థి సూత్రీకరించిన విషయాలను తమ నిజ జీవితంలో ఉపయోగించుకుంటాడు?

జ. నిగమన పద్ధతి

33. ఏ పద్ధతిలో విద్యార్థులకు శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ లభించదు?

జ. నిగమన పద్ధతి

34. కింది తరగతులకు అనువైన పద్ధతి?

జ. నిగమన పద్ధతి

35. జ్ఞాపకం ఉంచుకునే అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే పద్ధతి?

జ. నిగమన పద్ధతి

36. ఏ బోధనా పద్ధతి ద్వారా ఫలితాలను రాబట్టడం నేర్చుకుంటారు?

జ. నిగమన పద్ధతి

37. ఏ ఉపగమనాన్ని అంత్య దశ అంటారు?

జ. నిగమన పద్ధతి

38.విద్యార్థుల్లో అభిరుచులు, సామర్థ్యాలు పెంపొందించడానికి అంతగా అవకాశం లేని బోధనా పద్ధతి?

జ. ఉపాధ్యాయ కేంద్ర బోధనా పద్ధతి

39. Lecture అనే పదం ఏ లాటిన్ పదం నుంచి ఉద్భవించింది?

జ. Lectare

40. లాటిన్ భాషలో Lectare అంటే?

జ. బిగ్గరగా చదవడం

41. ఉపన్యాస పద్ధతి ఏ రంగాలకు సంబంధించింది?

జ. జ్ఞానాత్మక రంగం, సాంఘిక కృత్యాలకు

42. స్పష్టమైన భావప్రకటనకు అత్యుత్తమంగా తోడ్పడే పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

43. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండే తరగతుల్లో అనుకూలమైన బోధనా పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

44. వైజ్ఞానికుల జీవిత విశేషాలు, వారి పరిశోధనలు, వాటి ఫలితాలు వంటి విషయాలు విద్యార్థులకు ఆసక్తికరంగా, సులభంగా బోధించడానికి అనువైన పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

45. ఆచరించి నేర్చుకోవడం అనే సూత్రానికి విరుద్ధమైన పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

46. విద్యార్థుల స్థాయికి తగినట్లు బోధించడానికి ఏ బోధనా విధానం ఉపయోగపడుతుంది?

జ. ఉపన్యాస పద్ధతి

47. ఏ బోధనా పద్ధతిలో ఉపాధ్యాయుడు చెప్పేదంతా విద్యార్థి వింటున్నాడని నమ్మకంగా చెప్పలేం?

జ. ఉపన్యాస పద్ధతి

48. తక్కువ మానసిక స్థాయి ఉండే విద్యార్థులకు ఉపయోగకరం కాని పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

49. క్లిష్టమైన కొత్త పాఠ్యాంశాన్ని ప్రారంభించడానికి అనువైన బోధనా పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

50. కాల వ్యవధిలో పాఠ్యప్రణాళిక ముగించడానికి అనువైన పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

51. ఉన్మూకీకరణ కోసం, సాధరణీకరణాలు చేయడానికి అనువైన బోధనా పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

52. విద్యార్థులు విన్నదాని కంటే చూసిన దానిని ఎక్కువగా అర్థం చేసుకొని సంతృప్తి పడతారనే నియమంపై ఆధారపడిన పద్ధతి?

జ. ఉపన్యాస ప్రదర్శన పద్ధతి

53. ఉపన్యాసాన్ని ప్రదర్శనను జోడించి విజ్ఞాన శాస్త్రాన్ని బోధించే ఉపాధ్యాయుల్లో చాలా మంది పొరపాట్లు చేస్తున్నాడని తెలిపిన శాస్త్రవేత్త?

జ. సెల్‌బర్గ్

54. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో సాధారణీకరణం, అన్వయం మీద తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదని పేర్కొన్న శాస్త్రవేత్త?

జ. సెల్‌బర్గ్

55. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో పరికరాలను సిద్ధంగా ఉంచుకోవడం లేదు, ప్రయోగలక్ష్యాన్ని వివరించంలేకపోతున్నారు అని పేర్కొన్న శాస్త్రవేత్త?

జ. సెల్‌బర్గ్

56. ఉపన్యాసప్రదర్శనలో ఉపయోగించే ప్రయోగానికి కావాల్సిన పరికరాలు బల్లపై పెట్టాల్సిన స్థానం?

జ. ఎడమచేతి వైపు

57. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో కుడిచేతివైపు ఎటువంటి పరికరాలను ఉంచుకోవాలి?

జ. ఉపయోగించిన పరికరాలను

58. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి విజయవంతం కావడం దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. ప్రణాళిక రచన తయారీ

59. ఉపాధ్యాయుడు పాఠం పరిచయం చేసే ముందు విద్యార్థులను దేని ద్వారా సంసిద్ధులను చేయాలి?

జ. ప్రేరణ ద్వారా

60. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో ఉపాధ్యాయుడి సామర్థ్యానికి సూచిక వంటిది?

జ. రాతబల్ల పని

61. మనోవైజ్ఞానిక సిద్ధాంతాలకు అనుగుణమైన పద్ధతి?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

62. ఏ పద్ధతి ప్రత్యక్ష, పరిశీలన ద్వారా జ్ఞానానికి స్థిరత్వం కలిగే అవకాశం కలిగిస్తుంది?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

63. హ్యూరిస్టిక్ అనే ఇంగ్లిష్ పదం ఏ గ్రీకు పదం నుంచి గ్రహించారు?

జ. Heurisco (హ్యూరిస్కో)

64. Heurisco అనే గ్రీకు పదానికి అర్థం?

జ. అన్వేషణ లేదా కనుక్కోవడం

65. విద్యార్థులు పరిశోధకుల స్థానంలో ఉండి సమస్యలు సమాధానాలు స్వయంగా సాధించే పద్ధతి?

జ. అన్వేషణ పద్ధతి

66. ఆచరణ ద్వారా అభ్యసనం అనే సూత్రంపై ఆధారపడిన బోధనా పద్ధతి?

జ. అన్వేషణ పద్ధతి

67. అన్వేషణ పద్ధతికి మూలపురుషుడు?

జ. ప్రొఫెసర్ హెచ్.ఇ.ఆర్మ్ స్ట్రాంగ్ (ఆర్మ్‌స్ట్రాంగ్)

68. జర్మనీలో విజ్ఞానశాస్త్ర బోధనపై ప్రొఫెసర్ మైకేల్ జాక్సన్ రాసిన పత్రం వల్ల ప్రభావితుడై అన్వేషణా పద్ధతిపై కృషి చేసిన శాస్త్రవేత్త?

జ. హెచ్.ఇ.ఆర్మ్ స్ట్రాంగ్

69. అన్వేషణా పద్ధతిలో జ్ఞానానికి ద్వితీయ స్థానం ఇవ్వడం వల్ల ఈ పద్ధతి అంత ఉపయోగకరం కాదని పేర్కొన్న శాస్త్రవేత్త?

జ. జె.జె.థామ్సన్

70. అన్వేషణ పద్ధతి అనేది శాస్త్రీయ విధానంలో శిక్షణ ఇచ్చేదిగా ఉండాలి కాని జ్ఞానం పొందడం దీని పరమార్థం కాదని పేర్కొన్నది?

జ. వెస్టవే (Westaway)

71. అన్వేషణా పద్ధతికి సంబంధించిన స్కీములను బ్రిటన్‌కు చెందిన ఎన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టారు?

జ. 40

72. అన్వేషణ పద్ధతిలోని సోపానాలు?

జ. 1) సమస్యను నిర్వచించడం 2) ప్రయోగ నిర్వహణ 3) వివరించడం 4) ముగింపు

73. అన్వేషణ పద్ధతి ఎక్కువగా ఏ సబ్జెక్టును బోధించడానికి అనుకూలంగా ఉంటుంది?

జ. భౌతికశాస్త్రం

74. అన్వేషణా పద్ధతిలో ఉపాధ్యాయుడి పాత్ర?

జ. సలహాదారుడు

75. కష్టపడి పనిచేయడం, పని మీద గౌరవం ఏ పద్ధతి ద్వారా పెంపొందుతుంది?

జ. అన్వేషణ పద్ధతి

76. ప్రాథమిక తరగతుల్లో ఉపయోగించడానికి వీలుకాని పద్ధతి?

జ. అన్వేషణా పద్ధతి

77. చాలా తక్కువ మంది విద్యార్థులు ఉన్న తరగతికి మాత్రమే ఉపయోగపడే బోధనా పద్ధతి?

జ. అన్వేషణా పద్ధతి

78. అధిక వ్యయం, కాలయాపనతో కూడిన బోధనా పద్ధతి?

జ. అన్వేషణా పద్ధతి

79. ప్రయోగానికి సంబంధించిన సూచనా పత్రాన్ని ఉపాధ్యాయుడు ఏ బోధనా పద్ధతిలో ఇస్తాడు?

జ. అన్వేషణా పద్ధతి

80. ఏ పద్ధతిలో సమస్యలకు పరిష్కార మార్గాలు ప్రయోగశాలల్లో కనుక్కోవడం జరుగుతుంది?

జ. Heuristic method, అన్వేషణ పద్ధతి

81. సమస్య ఎక్కడ ఉత్పన్నమవుతుందో దాని సహజ వాతావరణంలోనే ఆ సమస్య పరిష్కారం అయ్యే పద్ధతి?

జ. ప్రాజెక్టు పద్ధతి

82. ''జీవించడం ద్వారా నేర్చుకోవడం'' అనే సిద్ధాంతం మీద ఆధారపడిన బోధనా పద్ధతి?

జ. ప్రాకల్పన పద్ధతి

83. ప్రాజెక్టు పద్ధతిలో ప్రాజెక్టు అనే పదానికి అర్థం?

జ. బహిర్గత పరిచయం లేద ప్రక్షేపించడం

84. ఓ సంకల్పం, ప్రయోజనం ఉండి సహజ వాతావరణ పరిస్థితుల్లో చేసే క్రియ లేదా ప్రణాళిక?

జ. ప్రాజెక్టు

85. పాఠశాలల్లో గాని, పాఠశాల వెలుపల గాని విద్యార్థులు ఓ అంశాన్ని సమగ్రంగా కార్యరూపంలో ఆచరించి, ఆచరణ ద్వారా దానిని సాధించే విధానాన్ని ఏమంటారు?

జ. ప్రాజెక్టు పద్ధతి

86. శాస్త్రీయ పద్ధతిలోని సోపానాలు?

జ. 1) సమస్యను గుర్తించడం
2) సమస్యను నిర్వచించడం
3) సమస్యను విశ్లేషించడం
4) దత్తాంశాలను సేకరించడం
5) దత్తాంశాలను ప్రతిక్షేపించడం
6) ప్రాక్కల్పనను ప్రతిపాదించడం
7) ప్రాక్కల్పనను పరీక్షించడం
8) సాధారణీకరించడం
9) కొత్త పరిస్థితులకు అన్వయించడం

87. నేడు మానవులు సహజ వాతావరణంలో కాకుండా కృత్రిమ వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్న వ్యక్తి?

జ. హెన్రీ డేవిడ్

88. ప్రాజెక్టు పద్ధతిని విద్యారంగంలో ప్రవేశపెట్టాలని మొదటగా సూచించిన వ్యవహారిక సత్తావాది?

జ. జాన్ డూయీ

89. ప్రాజెక్టు పద్ధతి రూపకర్తలు?

జ. J.Stevenson, W.H. Kilpatrik

90. ప్రాజెక్టు అంటే సహజ వాతావరణంలో పూర్తి చేసే సమస్య అని నిర్వచించింది?

జ. డబ్ల్యు.హెచ్. కిల్‌ప్యాట్రిక్

91. పాఠశాలలో దిగుమతి చేసిన నిజ జీవిత భాగమే ప్రాజెక్ట్ అని పేర్కొన్నవారు?

జ. బల్లార్డ్

92. చేయడంతో ముగిసే సమస్య ప్రాజెక్ట్ అని పేర్కొన్నది?

జ. బర్డన్

93. సమస్యా కృత్యాన్ని దాని సహజ వాతావరణంలోనే పరిష్కారం చేయడాన్ని ప్రాకల్పన అన్నది?

జ. స్టీవెన్‌సన్

94. వ్యూహరచన యోచించడానికి విద్యార్థులను బాధ్యులుగా చేసే కృత్యభాగమే ప్రాకల్పన అన్నది?

జ. పార్కర్

95. లక్ష్యాల ప్రయోజనం కోసం విద్యార్థి స్వయంగా తీసుకునే నిర్మాణాత్మకమైన ప్రయత్నమే ప్రకల్పన అన్నది?

జ. థామస్, లాంగ్

96. ప్రాజెక్టు పద్ధతిలో ఇమిడి ఉన్న సూత్రాలు?

జ. 1) ప్రయోజనతా సూత్రం 2) ఉపయోగ, అన్వయ సూత్రం
3) చేయడం ద్వారా నేర్చుకోవడం 4) సమస్యా పరిష్కార సూత్రం
5) సహజ వాతావరణ సూత్రం 6) సహకారసూత్రం
7) లక్ష్యాత్మకత సూత్రం 8) సమయోచిత సూత్రం

97. ప్రాజెక్టు పద్ధతిలోని సోపానాలు?

జ. 1) పరిస్థితిని క్షమించడం 2) ప్రాజెక్టు ఎంపిక 3) వ్యూహ రచన
4) ప్రాజెక్టు అమలుపరచడం 5) మూల్యాంకనం 6) నివేదిక తయారు చేయడం

98. ఓ ప్రాజెక్టు ఎంత వరకు విజయం సాధించింది అనేది దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. వ్యూహరచన

99. ప్రాజెక్టులను 'భౌతిక సంబంధమైన ప్రాజెక్టులు, మేథా సంబంధమైన ప్రాజెక్టులు అని రెండు విధాలుగా వర్గీకరించిన శాస్త్రవేత్త?

జ. జె.ఎ.స్టీవెన్‌సన్

100. డబ్ల్యు.హెచ్. కిల్‌పాట్రిక్ వర్గీకరించిన ప్రాజెక్టు రకాలు?

జ. 1) మేధాసంబంధ ప్రాజెక్టు 2) భౌతిక సంబంధ ప్రాజెక్టు 3) ఉత్పత్తి ప్రాజెక్టు
4) వినియోగ ప్రాజెక్టు 5) శిక్షణా ప్రాజెక్టు 6) సమస్యా ప్రాజెక్టు

101. నైపుణ్యాలు, జ్ఞానం, అవగాహనను పొందడానికి ఉపయోగపడే ప్రాజెక్టు?

జ. శిక్షణ ప్రాజెక్టు

102. తార్కిక ఆలోచనలకు సంబంధించిన ప్రాజెక్టు?

జ. మేధా సంబంధిత ప్రాజెక్టు

103. విద్యార్థులు వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తూ సామూహికంగా పని చేసే అవకాశం ఏ బోధనా పద్ధతిలో ఉంటుంది?

జ. ప్రాజెక్టు పద్ధతి

104. ప్రయోగశాల పద్ధతుల రకాలు?

జ. 1) Class Front Method 2) Group Method (or) Rotation Method 3) Division (or) Part Method

105. ప్రయోగశాలలోని పరికరాల సంఖ్య, విద్యార్థుల సంఖ్య సమాన నిష్పత్తిలో ఉన్నప్పుడు ఉపయోగించే పద్ధతి?

జ. Class Front Method

106. తగినంత పరికరాల లభ్యత లేనపుడు ఉపయోగించే పద్ధతి?

జ. Group Method

107. ఏదైనా ఓ ప్రయోగం పెద్దగా లేదా క్లిష్టంగా ఉన్నపుడు ఏ పద్ధతిని ఉపయోగిస్తారు?

జ. Division Method

108. ఏ పద్ధతి వల్ల విద్యార్థుల్లో ''సమస్యా పరిష్కార ధోరణి'' పెరుగుతుంది?

జ. ప్రయోగశాల పద్ధతి

109. విద్యార్థుల్లో అనేక నైపుణ్యాలు పెంపొందే బోధనా పద్ధతి?

జ. ప్రయోగశాల పద్ధతి

110. సమస్యలను ఓ ప్రత్యేక రీతిలో క్రమబద్ధంగా పరిష్కరించే పద్ధతి?

జ. శాస్త్రీయ పద్ధతి

111. శిక్షణ పొందిన విద్యార్థులు జీవితంలో ఎదురైన సమస్యలు తమకు తామే పరిష్కరించుకునే పద్ధతి?

జ. శాస్త్రీయ పద్ధతి

112. 1937 సంవత్సరంలో శాస్త్రీయ పద్ధతిలో సోపానాలు ప్రతిపాదించిన శాస్త్రవేత్త?

జ. కార్ల్ పియర్సన్

113. శాస్త్రీయ పద్ధతిలో కార్ల్ పియర్సన్‌తో పాటు మరికొన్ని సోపానాలు ప్రతిపాదించిన శాస్త్రవేత్త?

జ. 'కీస్లర్'

SAKSHI